ONE click
ePaper
www.shanmukhavelugu.com

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2003 / 89152

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 179

సోమవారం 06 జూలై 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.


## విశాఖ మత్స్యకారుల గల్లంతు.. గాలింపు చర్యలపై సీఎం చంద్రబాబు ఆరా

విశాఖ నుంచి వేటకు వెళ్లిన 7గురు మత్స్యకారులు గల్లంతు
గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశం
కోస్టుగార్డు, నేవీ నౌకలు, హెలికాప్టర్లతో గాలింపు
సాంకేతిక లోపం వల్లే బోటు చిక్కుకుందని అధికారుల అనుమానం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 05)
విశాఖ నుంచి చేపల వేటకు వెళ్లి సముద్రంలో గల్లంతైన ఏడుగురు మత్స్యకారుల ఆచూకీ కోసం గాలింపు చర్యలను ముమ్మ రం చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు ఉన్నతాధికారులను ఆదేశించారు. కుప్పం పర్యటనలో ఉన్న ఆయన, మత్స్యకారులు గల్లంతైన విషయం తెలియగానే ఫోన్ ద్వారా అధికారులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు.

విశాఖ ఫిషింగ్ హార్బర్ నుంచి ఈ నెల 1వ తేదీ సాయంత్రం 4 గంటలకు వీవీ-83' అనే బోటులో ఏడుగురు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లారని అధికారులు సీఎంకు వివరి ంచారు. 4వ తేదీ మధ్యాహ్నానికే వారు తిరిగి రావాల్సి ఉండగా, ఇప్పటికీ తీరానికి చేరలేదని తెలిపారు. గంగవరం సముద్ర తీరానికి సమీపంలో బోటులో సాంకేతిక లోపం తలెత్తినట్లు భావిస్తున్నామని అధికారులు పేర్కొన్నారు.ప్రస్తుతం కోస్టుగార్డు, నేవీ, మెరైన్ పోలీసు విభాగాలు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపడుతున్నాయని, ఈ ఉదయం నుంచి నౌకాదళ హెలికాప్టర్‌ను కూడా రంగంలోకి దించినట్లు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం, గాలింపు చర్యలను సమన్వయం చేసుకోవాలని మెరైన్ ఐజీ, విశాఖ సీపీలకు సూచించారు. ఆపరేషన్‌కు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని ఆదేశించారు. అదే సమయంలో మత్స్యకారుల కుటుంబాలకు ధైర్యం చెప్పి అండగా నిలవాలని మంత్రి అచ్చెన్నాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులను కోరారు.

## పాక్ రక్షణ మంత్రికి మతి భ్రమించింది..భారత్ స్ట్రాంగ్ కౌంటర్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూలై 05)



పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్‌కు భారత్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. ఆయనకు మతి స్థిమితం లేదని, అందుకే ఏవేవో మాట్లాడుతున్నాడని వ్యాఖ్యానించింది. ఇటీవల ద్వీపదేశం సీషెల్స్‌లో పర్యటించిన ప్రధాని మోదీ .. ఆ దేశ అత్యున్నత ' గార్డియన్ ఆఫ్ ది బ్లూ హారిజన్' పురస్కారం అందుకున్న సంగతి తెలిసిందే. దీనిపై ఖవాజా ఆసిఫ్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. అది రూపొందించుకున్న గౌరవం ▶2లో

## హాంకాంగ్‌లో చిక్కుకున్న తెలుగు కుటుంబం.. స్పందించిన లోకేశ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 05)
హాంకాంగ్ విమానాశ్రయంలో తెలుగు కుటుంబం చిక్కుకోవడంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ సానుకూలంగా స్పందించారు. హైదరాబాద్ నుంచి షికాగో వెళ్తూ పాస్‌పోర్ట్‌లు పోగొట్టుకొని బొల్లా రాజేశ్వరి కుటుంబం హాంకాంగ్‌లో చిక్కుకుంది. పిల్లలతో తాము ఎదుర్కొంటున్న సమస్యలపై లోకేశ్‌కు రాజేశ్వరి కుటుంబ సభ్యులు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 52 గంటలుగా చిన్న పిల్లలతో సాయం కోసం ▶2లో

# కుప్పంపై మమకారం.. ప్రగతి సాకారం

ఏనుగుల సఫారి, ట్రెక్కింగ్, ఎకో టూరిజం ప్రాజెక్టులతో అభివృద్ధి చేస్తా
నియోజకవర్గ పర్యటనలో సీఎం వ్యాఖ్యలు
కంగుందిలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 05)
కుప్పం.. స్వర్ణ కుప్పం కావాలన్నదే తన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఏనుగుల సఫారి, ట్రెక్కింగ్, ఎకో టూరిజం, రాక్ క్లైంబింగ్ చేసేందుకు అనువుగా మారుస్తామన్నారు. తిరుమల తర్వాత కుప్పంలోనే ఎక్కువ పచ్చదనం ఉందని.. దీన్ని ఇంకా పెంచాలన్నారు. కుప్పంలో అధునాతన బస్టాండు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన ప్రసంగించారు. కుప్పంలోనూ గంజాయి, డ్రగ్స్ పెరిగిపోయాయని పలువురు సీఎంకు చెప్పారు. దీనిపై ఉక్కుపాదం మోపాలని ఎస్పీ తుషార్‌డూడీని ఆదేశించారు. అవసరమైతే యువ ఏఎస్పీని నియమిస్తానని స్పష్టం చేశారు.

కుప్పం బస్టాండు వద్ద నిర్వహించిన సభకు హాజరైన ప్రజలు

### నైపుణ్యాలు పెంచుకోవాలి

నియోజకవర్గానికి ఇప్పటివరకు వచ్చిన పరిశ్రమలతో ప్రత్యక్షంగా, పరోక్షంగా 80వేల మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. యువత నైపు ణ్యాలు పెంచుకోవాలని సూచించారు. 'నియోజకవర్గంలో రోజుకు 10 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి జరగాలి. 3 నెలల్లో సెల్ సిగ్నల్ అందదన్న సమస్యే ఉండదు. కంపెనీల ప్రతినిధులతో మాట్లాడాను. వారికి వచ్చే నష్టాన్ని భరిస్తానని హామీ ఇచ్చా.గొడ్డలి పార్టీ కుప్పానికి నీళ్లు ఇస్తామని సెట్టింగ్‌లు వేసింది. మేం ఏడాదిలోనే కృష్ణా జలాలు తెచ్చాం. 110 చెరువులు నింపా'మని చంద్రబాబు గుర్తు చేశారు. ▶2లో



## వారంలో గేమ్ మార్చేశాం.. విమర్శకుల నోళ్లు మూయించాం

పెట్రో ఉత్పత్తులకు కొరత రాకుండా చూశాం
వాటి ధరల పెరుగుదలకూ కళ్లెం వేశాం: మోదీ

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూలై 05)
పచ్‌పద్రా (రాజస్థాన్), సనంద్ (గుజరాత్): ఇంధన సంక్షోభం తలెత్తినప్పుడు యావత్ ప్రపంచం అల్లాడిపోయినా మన దేశం మాత్రం వారంలో ఎల్పీజీ ఉత్పత్తిని గణనీయంగా పెంచి, గ్యాస్ కొరత రాకుండా చేయగలిగిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆర్థిక సంక్షోభం రాబోతోందంటూ ప్రజల్లో భయాందోళన రేకెత్తించడానికి, రాజకీయ క్రీడలకు కొన్ని శక్తులు ప్రయత్నాలు చేసినా ఆ పరిస్థితిని ప్రభుత్వం ఎదుర్కొన్న తీరు చరిత్రలో అపూర్వంగా నిలిచిపోతుందని చెప్పారు. "అభివృద్ధి చెందిన దేశాలూ ఇబ్బందుల పాలైనా మన దేశం మాత్రం 40 దేశాల నుంచి ఇంధనాన్ని రప్పిస్తూ పరిస్థితిని విజయవంతంగా అధిగమించింది. పౌరులపై అతితక్కువ భారం పడేలా ప్రభుత్వం చూసింది. ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేసిన విమర్శకుల నోరు మూయించింది. వారంతా ఈరోజు నైరాశ్యంలో కూరుకుపోయి ఉంటారు" అని మోదీ వ్యాఖ్యానించారు.

రాజస్థాన్‌లోని బలోత్రా జిల్లా పచ్‌పద్రాలో నిర్మించిన దేశంలో మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ 'సమీకృత చమురుశుద్ధి ▶2లో

## చంద్రబాబు సర్కార్‌పై బొత్స ఫైర్.. హామీల అమలులో విఫలమంటూ విమర్శలు

చంద్రబాబు ప్రభుత్వంపై విరుచుకుపడిన వైసీపీ
ఎన్నికల హామీల అమలులో సర్కార్ విఫలమైందన్న బొత్స
రాష్ట్రపతిని అవమానించారని సీఎంపై తీవ్ర విమర్శలు
అమరావతికి బదులుగా మావిగన్‌కే తమ మద్దతని స్పష్టీకరణ
రూ.3 లక్షల కోట్ల అప్పులకు లెక్కలు చెప్పాలని డిమాండ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 05)
ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై ప్రతిపక్ష వైసీపీ విమర్శల దాడిని తీవ్రతరం చేసింది. ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడంలో విఫలమవడమే కాకుండా, రాజకీయ ప్రత్యర్థులపై కక్షసాధింపు ధోరణితో వ్యవహరిస్తోందని ఆ పార్టీ ఆరోపించింది. విశాఖ పట్నంలో శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ.. మహిళలకు ఇచ్చిన హామీలు, విద్యా సంస్కరణలు, పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, ▶మిగతా 2లో

## అవి దొంగ ఏడుపులేమో అన్న ట్రంప్... ఘాటుగా స్పందించిన ఇరాన్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూలై 05)



సువాసనను చంపలేరంటూ ఇరాన్ ఘాటు కౌంటర్

ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. ఖమేనీ కోసం ప్రజలు కన్నీరుపెడుతుండడంపై స్పందిస్తూ.. అవి 'దొంగ ఏడుపులు' కావచ్చని ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇరాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ▶మిగతా 2లో

## సెకండరీ హెల్త్ ఆసుపత్రుల్లో రూ.72.81 కోట్లతో కొత్త పరికరాలు



వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 05)
రాష్ట్రంలోని సెకండరీ హెల్త్ పరిధిలోని ఆసుపత్రులను ప్రభుత్వం బలోపేతం చేస్తోందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో సెకండరీ ఆసుపత్రుల్లో వైద్య పరికరాల కోసం రూ.42 కోట్లు ఖర్చుచేస్తే, కూటమి ప్రభుత్వం రెండేళ్లలో రూ.72.81 కోట్లతో కొత్త పరికరాలు, సదుపాయాలు సమకూర్చినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నిధులతో టెలి రేడియాలజీ, సీటీ, టిఫా స్కానర్లు, కలర్ డాప్లర్ అల్ట్రాసౌండ్ స్కానర్లు, ల్యాప్రోస్కొపీలతో పాటు నవజాత శిశువుల సంరక్షణకు యంత్రాలు, ప్రయోగశాల పరీక్షల పరికరాలను అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా, ప్రాంతీయ, సామాజిక, మాతాశిశు సంరక్షణ ఆసుపత్రులకు ఆధునిక పరికరాలు సమకూర్చడంతో బోధనాసుపత్రులపై ఒత్తిడి తగ్గిందన్నారు. ఎన్‌హెచ్‌ఎం కింద 13 ప్రాంతీయ ఆసుపత్రుల్లో ల్యాబ్‌లు, రూ.7.49 కోట్లతో ఆధునిక పరికరాలు సమకూర్చనున్నట్లు తెలిపారు. ఐదు ప్రాంతీయ ఆసుపత్రులు, 24 సీహెచ్‌సీల్లో కలర్ డాప్లర్ అల్ట్రాసౌండ్ స్కానర్లు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. 15 ప్రాంతీయ ఆసుపత్రుల్లో రూ.5.50 కోట్లతో ల్యాప్రోస్కొపీ పరికరాలను ▶2లో

## రాయలసీమ ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా?



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 05)
రాయలసీమలో ప్రాజెక్టులు, పరిశ్రమలు ఎవరి హయాంలో వచ్చాయో చర్చకు సిద్ధమా? అని కడప ఎంపీ అవినాష్‌రెడ్డికి మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సవాల్ విసిరారు. నంద్యాల జిల్లా బనగానపల్లిలో మంత్రి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం తీసుకొస్తున్న పరిశ్రమలను చూసి ఓర్వలేక అవినాష్‌రెడ్డి అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. వచ్చే మూడేళ్లలో జమ్మలమడుగు సమీపంలో రాయలసీమ ఉక్కు పరిశ్రమ కల సాకారం కాబోతోందని చెప్పారు. ఈ పరిశ్రమకు 2018 డిసెంబరులో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారని.. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా పట్టించుకోకుండా కాలయాపన చేసిందన్నారు. ▶మిగతా 2లో

## చంద్రబాబు హయాంలో పోలీసు వ్యవస్థ ప్రమాదకర దిశలో పయనిస్తోంది: జగన్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 05)
ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వంలో పోలీసు యంత్రాంగం అత్యంత ప్రమాదకరమైన దిశగా పయనిస్తోందని వైసీపీ అధినేత జగన్



ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన 'ఎక్స్' వేదికగా చంద్రబాబు పాలనపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తనను ప్రశ్నించిన వారిని, రాజకీయంగా వ్యతిరేకించే వారిని అణచివేసేందుకు చంద్రబాబు పోలీసు వ్యవస్థను ఒక సాధనంగా మార్చుకుంటున్నారని, ఇది రాష్ట్రాన్ని పెను ప్రమాదంలోకి నెడుతోందని ఆరోపించారు."చంద్రబాబు గారూ... రాష్ట్రానికి కావాల్సింది 'రౌడీ పోలీసింగ్' కానీ, 'జంగిల్ రాజ్' కానీ కాదు. ప్రజలకు భద్రత కల్పించే పరిపాలన, బాధితులకు న్యాయం చేసే వ్యవస్థ, చట్టం ముందు అందరూ సమానమే అని విశ్వసించే ▶ 2లో



## రాజధానిపై పూటకో మాట మారుస్తున్న జగన్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 05)
రాజధానిపై పూటకో మాట మారుస్తున్న వైకాపా అధినేత జగన్‌ను ఏమనాలని గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ధ్వజమెత్తారు. జగన్ అండతోనే గుడివాడ అమర్‌నాథ్ లాంటివాళ్లు మహిళల వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో శనివారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. "మహిళా కమిషన్ విచారణకు పిలిస్తే క్షమాపణలు చెప్పాల్సింది పోయి తన వ్యాఖ్యల్ని అమర్‌నాథ్ సమర్థించుకోవడం సిగ్గుచేటు. సొంత తల్లి, చెల్లినే ఇంట్లో నుంచి గెంటేసిన వ్యక్తి సారథ్యంలో నడుస్తున్న పార్టీలోని నాయకులు ఇలాగే మాట్లాడతారు" అని సంధ్యారాణి మండిపడ్డారు.

మొదటిపేజీ తరువాయి

# కుప్పంపై మమకారం.. ప్రగతి సాకారం

ఆనాడు ఎన్టీఆర్.. ఈ రోజు నేను

'కుప్పం బస్టాండ్‌కు ఆనాడు ఎన్టీఆర్ భూమిపూజ చేశారు. ఈ రోజు అత్యాధునిక బస్టాండ్, డిపోనకు నేను శంకుస్థాపన చేస్తున్నా. నేనే దీన్ని ప్రారంభిస్తా. డిపో పక్కన 10 ఎకరాల్లో సౌర విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేసి అన్నీ విద్యుత్తు ఏసీ బస్సులు తిరిగేలా చూస్తా. షాపింగ్ కూడా బస్టాండులో చేసుకునేలా సౌకర్యాలు ఉంటాయి. ప్రజలు సహకరించి విద్యుత్తు ద్విచక్ర వాహనాలు, సైకిళ్లు వినియోగించాలి. కాలుష్య రహిత ప్రాంతంగా కుప్పం మారాలి.' అని చంద్రబాబు తెలిపారు.

కుప్పంలో మోడల్ బస్టాండ్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు, పక్కన రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి కలెక్టర్ సుమిత్‌కుమార్, అధికారులు కోర్టులు, పోలీసు స్టేషన్లు ఉండకూడదు'కుప్పం ప్రశాంతమైన నియోజకవర్గం. గత ప్రభుత్వంలో అరాచకాలు, అక్రమ మైనింగ్ చేశారు. గంజాయి ముఠాలు స్వైర విహారం చేశాయి. నన్ను కూడా అడ్డుకునే ప్రయత్నం చేశారు. నేను కుప్పం పర్యటన ముగించుకుని బెంగళూరు వెళ్లగానే నాయకులను అరెస్టు చేశారు. ఈ ప్రాంతంలో కోర్టులు, పోలీసు స్టేషన్లు ఉండకూడదు'. అని పేర్కొన్నారు.

చంద్రబాబుకు హారతులిస్తున్న మహిళలు

ఉదయం నుంచి రాత్రి వరకు..

రెండో రోజు పర్యటనలో శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు బిజీబిజీగా గడిపారు.

ఉదయం గుడుపల్లె మండలం నలగంపల్లెలోని నెట్ జీరో ఇంటిని సందర్శించారు.

అనంతరం స్వాగత ముఖద్వారం, ప్రాంతీయ ఆసుపత్రిలో సీటీ స్కాన్, డయాలసిస్ యూనిట్ విస్తరణ, విద్యుత్తు శ్మశాన వాటిక, ఫుడ్‌కోర్టు, తదితర పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

తెదేపా కార్యాలయంలో జన నాయకుడి పోర్టల్‌ను పరిశీలించారు. ప్రజల నుంచి అర్జీలు తీసుకున్నారు. అంతకుముందు సీఎం నివాసంలో కూడా అర్జీలు స్వీకరించారు.

కుప్పం మండలం కంగుంది కోట్ల వద్ద 322 మంది పేదలకు అసైన్‌మెంట్ పట్టాలు పంపిణీ చేశారు. చంద్రబాబు పక్కన విమలమ్మ, శ్రీనివాసులు అనే రైతులు కూర్చున్నారు. వేదికపై వారు ప్రసంగించారు. కుప్పం ఆర్టీసీ బస్టాండు, డిపోనకు రూ.118 కోట్లతో శంకుస్థాపన చేసి మాట్లాడారు. రాత్రి నాయకులతో ఆయన నివాసంలో పార్టీ బలోపేతానికి మార్గనిర్దేశం చేశారు.

## వారంలో గేమ్ మార్చేశాం.. విమర్శకుల నోళ్లు మూయించాం

కర్మాగార సముదాయం' సహా రూ.1.06 లక్షల కోట్ల ప్రాజెక్టులను శనివారం ఆయన జాతికి అంకితం చేశారు. జోధ్‌పుర్‌లో నూతనంగా నిర్మించిన విమానాశ్రయ టెర్మినల్ భవనాన్ని, గుజరాత్‌లోని సనంద్‌లో 'సి.జి.సెమీ ఔట్‌సోర్స్‌డ్ సెమీకండక్టర్ అసెంబ్లీ అండ్ టెస్ట్' (ఓఎస్‌ఏటీ) కేంద్రాన్నీ మోదీ ఆరంభించారు. "పశ్చిమాసియా యుద్ధం వల్ల అతిపెద్ద ఇంధన సంక్షోభం తలెత్తింది. చాలా దేశాల్లో డీజిల్, పెట్రోలు ధరలు 40-50% పెరిగాయి. కొన్ని దేశాల్లోనైతే కోటా పద్ధతిలో సరఫరా చేసేవారు. మన దేశంలో ఒక్కరోజైనా అలాంటి పరిస్థితి రాలేదు. సకాలంలో ప్రభుత్వం సరైన నిర్ణయాలు తీసుకోవడం దానికి కారణం. వనరుల వినియోగంలో సమతుల్యత పాటించాం. దౌత్యబలాన్ని సానుకూలంగా వాడుకున్నాం. పారిశ్రామిక గ్యాస్‌ను ఎల్పీజీకి మళ్లించాం. సిలిండర్ ధర రూ.2,000 వరకు చేరే అవకాశం ఉందని నిపుణులు భావించినా ప్రభుత్వ చర్యల వల్ల ఇప్పటికీ రూ.950 వద్దే ఉంది. చమురు కంపెనీలకు రూ.75 వేల కోట్లకుపైగా నష్టం వచ్చింది. ఆ భారాన్ని ప్రభుత్వమే భరించింది" అని ప్రధాని వివరించారు. విడిభాగాల నుంచి సెమీ కండక్టర్ల వరకు అన్నింటినీ మనదేశం తయారు చేస్తోందని, వికసిత భారత్‌కు అది మార్గసూచీ అని పేర్కొన్నారు.

మోదీకి ఆన్‌లైన్ బెదిరింపు : మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా పర్యటనకు వచ్చినప్పుడు భారత ప్రధాని మోదీని చంపేస్తామంటూ వచ్చిన ఆన్‌లైన్ బెదిరింపులపై ఫెడరల్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సోషల్ మీడియా ఐపీ అడ్రస్‌ను గుర్తించారు. ఈ నెల 9న ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా మోదీ మెల్‌బోర్న్ రానున్నారు. ఈ సందర్భంగా చంపేస్తామంటూ ఫేస్‌బుక్ ఖాతా ద్వారా హెచ్చరిక వచ్చింది. దీనిపైనే దర్యాప్తు జరుగుతోంది.

## అవి దొంగ ఏడుపులేమో అన్న ట్రంప్... ఘాటుగా స్పందించిన ఇరాన్

అమెరికాకు నాగరికత, చరిత్ర లేవంటూ ఘాటుగా బదులిచ్చింది.యాక్సియోస్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. ఖమేనీ అంత్యక్రియలకు భారీగా జనం తరలిరావడం తనకు ఆశ్చర్యం కలిగించిందన్నారు. ప్రజలు ఖమేనీని ద్వేషిస్తారని తాను భావించానని, ఇప్పుడు కనిపిస్తున్నది నకిలీ శోకం కావచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఇరాన్ ఉన్నత నాయకత్వం మొత్తం ఒకేచోట ఉందని, వారిని ఒక్క దెబ్బతో లేపేయగలమని, కానీ తర్వాత చర్చలు జరపడానికి ఎవరూ మిగలరనే ఉద్దేశంతోనే అలా చేయడం లేదని వ్యాఖ్యానించారు.ట్రంప్ వ్యాఖ్యలపై అర్మేనియాలోని ఇరాన్ రాయబార కార్యాలయం ఎక్స్ వేదికగా స్పందించింది. "వ్యక్తులను చంపగలరు, కానీ వారి ఆశయాలను చంపలేరు. మీరు అయతొల్లా ఖమేనీని చంపారు. కానీ నిజానికి మీరు ఒక సుగంధ ద్రవ్యాల సీసాని పగలగొట్టారు, దాని సువాసన ఇప్పుడు ప్రతిచోటా వ్యాపించింది" అని పేర్కొంది. అమెరికాకు నాగరికత, చరిత్ర, గౌరవం లేవని విమర్శించింది.ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో ఖమేనీ మరణించిన విషయం తెలిసిందే. టెహ్రాన్‌లో ఆయన అంత్యక్రియలకు లక్షలాది మంది హాజరవుతూ "అమెరికాకు మరణం" అంటూ నినాదాలు చేస్తున్నారు. మరోవైపు, ఇరాన్ సంతాప దినాలు ముగిశాక ఇరు దేశాల మధ్య చర్చలు పునఃప్రారంభం అవుతాయని ట్రంప్ సూచనప్రాయంగా తెలిపారు.

## సెకండరీ హెల్త్ ఆసుపత్రుల్లో రూ.72.81 కోట్లతో కొత్త పరికరాలు

ఏర్పాటుచేశామని, దీంతో కోతలు లేని శస్త్రచికిత్సలకు వీలు కలిగిందన్నారు. సెకండరీ ఆసుపత్రులకు 177 మార్చురీ ఫ్రీజర్ ఛాంబర్లను పంపామని, పలుచోట్ల బెరా యంత్రాలు, ప్యూర్‌టోన్ ఆడియో మీటర్లు, శబ్దనిరోధక గదులను రూ.19.49 కోట్లతో సిద్ధం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

## చంద్రబాబు సర్కార్‌పై బొత్స ఫైర్.. హామీల అమలులో విఫలమంటూ విమర్శలు

కిట్ల పంపిణీ వంటి కీలక హామీలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు దారుణంగా ఉందని మండిపడ్డ ఆయన, రాష్ట్రం చేసిన రూ. 3 లక్షల కోట్ల అప్పునకు జవాబుదారీతనం ఏదని ప్రశ్నించారు.ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమెకు స్వాగతం పలకకపోవడంపై బొత్స తీవ్రంగా స్పందించారు. సీఎం రాష్ట్రంలోనే ఉన్నప్పటికీ సమయం కేటాయించకపోవడం అత్యున్నత రాజ్యాంగ పదవిని, ఒక మహిళను మరియు గిరిజన ప్రతినిధిని అవమానించడమేనని ఆయన పేర్కొన్నారు.రాజధాని అంశంపై మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ హయాంలో ప్రతిపాదించిన మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు (మావిగన్) కారిడార్‌కే తమ మద్దతు ఉంటుందని బొత్స పునరుద్ఘాటించారు. అమరావతి ప్రాజెక్టులో అవినీతి చోటుచేసుకుందని, అనుకూల కాంట్రాక్టర్లకు అధిక చెల్లింపులు జరిగాయని ఆరోపించారు. అందుబాటులో ఉన్న మౌలిక వసతులతో 'మావిగన్' తక్కువ ఖర్చుతో కూడుకున్న ఉత్తమ ప్రత్యామ్నాయమని ఆయన వివరించారు.

## రాయలసీమ ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా?

'రాయలసీమలో 2019 నుంచి 2024 వరకు వైకాపా హయాంలో ఎన్ని పరిశ్రమలు వచ్చాయి? ఎన్ని సాగునీటి ప్రాజెక్టులు తీసుకొచ్చారు? మేం అధికారంలో ఉండగా 2014 నుంచి 2019 వరకు ఎన్ని పరిశ్రమలు, ఎన్ని సాగునీటి ప్రాజెక్టులు తీసుకొచ్చామో చెప్పేందుకు నేను సిద్ధం. మరి అవినాష్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారా' అని ప్రశ్నించారు.

## చంద్రబాబు హయాంలో పోలీసు వ్యవస్థ ప్రమాదకర దిశలో పయనిస్తోంది: జగన్

సమాజం కావాలి. రాజకీయ ఆదేశాలతో కాకుండా రాజ్యాంగబద్ధంగా పనిచేసే పోలీసు వ్యవస్థ మనకు అవసరం" అని జగన్ తన పోస్టులో పేర్కొన్నారు. చంద్రబాబు తన దుర్మార్గపు పాలనతో రాష్ట్రవ్యాప్తంగా విష బీజాలు నాటారని, అవి క్రమంగా మొలకెత్తి విష వృక్షాలుగా మారుతున్నాయని జగన్ అభివర్ణించారు.పోలీసుల పనితీరును ప్రశ్నిస్తూ జగన్ పలు ఘటనలను ఉదహరించారు. "పిల్లలు కనపించకుండా పోతే దర్యాప్తులో వేగం ఉండదు. మహిళలపై నేరాలకు సంబంధించి ఫిర్యాదులు చేసినా చర్యలు శూన్యం. గిరిజన మహిళను వివస్త్రను చేసి కొట్టినా అరెస్టులు జరగవు. కానీ, సోషల్ మీడియాలో మిమ్మల్ని ప్రశ్నిస్తే మాత్రం కేసులు పెట్టడం, అరెస్టులు చేయడం, చిత్రహింసలకు గురిచేయడం, నాన్-బెయిలబుల్ సెక్షన్లు ప్రయోగించడం వంటివి చేస్తారా?" అని జగన్ ప్రభుత్వాన్ని నిలదీశారు.ఈ సందర్భంగా కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలో నెల రోజుల క్రితం అదృశ్యమైన చిన్నారి జ్ఞానేశ్వరి కేసు, పెద్దాపురంలో మానసిక వికలాంగురాలిపై జరిగిన లైంగిక దాడి కేసు నమోదులో జాప్యం, నెల్లూరు జిల్లాలో మాజీ టీడీపీ కౌన్సిలర్ ఒక గిరిజన మహిళను వివస్త్రను చేసి దాడి చేసిన ఘటనను ఆయన ప్రస్తావించారు. సాయి కృష్ణ కస్టడీ మరణం, అతని మృతదేహం అదృశ్యం కావడం రాష్ట్రాన్ని కుదుపునకు గురిచేసిందని, అతని తల్లి అడిగే ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానం లేదని అన్నారు. క్రాంతి కుమార్ ఆత్మహత్య, అతను ఇచ్చిన మరణ వాంగ్మూలం, దాన్ని ప్రజలు సోషల్ మీడియాలో ప్రత్యక్షంగా చూడటం తీవ్రంగా కలచివేసిందన్నారు.

## పాక్ రక్షణ మంత్రికి మతి భ్రమించింది..భారత్ స్ట్రాంగ్ కౌంటర్

(కావాలని ఇప్పించుకున్న అవార్డు) అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. దీనిపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఆయనకు పనేం లేదని, అవగాహనలేని అంశాలపై అర్థరహితమైన వ్యాఖ్యలు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నాడని వ్యాఖ్యానించింది. మతి భ్రమించి మాట్లాడుతున్నాడని విదేశాంగ శాఖకు చెందిన ఉన్నతాధికారులు కౌంటర్ ఇచ్చారు. ఇతరులపై అసూయ ఎప్పటికీ మంచి చేయదని, చెడును ప్రేరేపిస్తుందని అన్నారు. ముఖ్యంగా విద్వేషపూరిత ప్రసంగాలకు అలవాటు పడినవారిలో ఇది మరింత ఎక్కువగా ఉంటుందని చెప్పారు.సీషెల్స్ అత్యున్నత పురస్కారం అందుకున్న తొలి వ్యక్తిగా ప్రధాని మోదీ నిలిచారు. మోదీ పర్యటనకు కొద్ది వారాల ముందే అంటే జూన్ 24న గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరిజన్ పురస్కారానికి అక్కడి మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.

## హాంకాంగ్‌లో చిక్కుకున్న తెలుగు కుటుంబం.. స్పందించిన లోకేశ్

ఎదురుచూస్తున్న ఆ కుటుంబ పరిస్థితిపై వెంటనే మంత్రి స్పందించారు. బాధితులకు తక్షణ సాయం అందించాల్సిందిగా విదేశాంగ మంత్రి జైశంకర్‌ను లోకేశ్ కోరారు.

మంత్రి లోకేశ్ చొరవతో విదేశాంగశాఖ స్పందించింది. హాంకాంగ్‌లోని భారత కాన్సులేట్ జనరల్‌ను సంప్రదించింది. సదరు కుటుంబంతో సంప్రదింపుల్లో ఉన్నామని భారత రాయబారి కార్యాలయం తెలిపింది. వీలైనంత త్వరగా సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించింది. వేగంగా స్పందించినందుకు భారత రాయబారి కార్యాలయానికి లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు.

## నిత్య సాహిత్య ప్రేమికుడు డిఎస్పీ వి శ్రీరామ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 5)

పోలీస్ అధికారిగా ఉంటూనే నిత్య సాహిత్య ప్రేమికుడిగా వేలమూరి శ్రీరామ్ ఎంతో సాహిత్య సేవ చేసాడని జానుడి - సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్ కార్యదర్శి, న్యాయవాది డాక్టర్ నూకతోటి రవికుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఇటీవల మరణించిన ఇంటెలిజెన్స్ డిఎస్పి శ్రీరామ్ సంస్మరణ సభ ఆదివారం ఒంగోలు శ్రీనగర్ కాలనీ జానుడి- సాహిత్య కళల అధ్యయన కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ శ్రీరామ్ విస్తృతంగా సాహిత్యాన్ని అధ్యయనం చేశారని , దానికి నిదర్శనం ఆయన సేకరించిన పుస్తకాలేనని అన్నారు . కాశీభట్ల వేణుగోపాల్ వంటి ప్రముఖ రచయితల పుస్తకాలు వెలుగులోకి రావడానికి శ్రీరామ్ తోడ్పాటు ఎంత ఉందని ఆయన పేర్కొన్నారు. శ్రీరామ్ వంటి వారు పోలీసు వ్యవస్థలో ఉండడం ఆ వ్యవస్థకు గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు శ్రీరామ కవచం సాగర్ , బా రహమతుల్లా , ఎంఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ మక్కెన తామస్, సాహితీవేత్త మల్లవరపు ప్రభాకర్ , కొలకలూరి విద్యాధర చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీజిఇఏ బాపట్ల తాలూకా ఉద్యోగుల సంఘం ఎన్నిక ఏకగ్రీవం



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జులై 5)

ఏపీజిఇఏ బాపట్ల తాలూకా ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఆదివారం ఏకగ్రీవంగా జరిగినట్లు బాపట్ల జిల్లా హడాక్ కమిటీ చైర్మన్ జివివి రాఘవరెడ్డి తెలిపారు. బాపట్ల మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా కె రోశయ్య, అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా వై రాజేష్ బాబు వ్యవహరించారు. ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం 15పదవులకు నామినేషన్లు స్వీకరించగా గడువు ముగిసే సమయానికి ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలు అయ్యాయి. దీంతో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. నూతన అధ్యక్షుడుగా జి శివరామకృష్ణ, సెక్రటరీ ఎం ఉదయ్ గోపి, ట్రెజర్ కె రాజేష్, అసోసియేట్ ప్రెసిడెంట్ జె రాంబాబులను ఎన్నకున్నారు. వీరితో పాటు వైస్ ప్రెసిడెంట్లుగా ఎం మధుబాబు, ఎస్ యోగేంద్రరెడ్డి, టి శ్రీనివాసరావు, కె వెంకటసాయి, నరసింహ, సుబ్బారావు, కె పవని, జాయింట్ సెక్రటరీలుగా ఎం సుధరాణి, ఎం పరిమళ, వి సంతోష్ కుమార్, కె శేషకుమారి, పి శేషగిరిరావులు నూతన కార్యవర్గంలోకి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బాపట్ల తాలూకా యూనిట్ నూతన కార్యవర్గ సభ్యులందరిని బాపట్ల జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అడాక్ కమిటీ చైర్మన్ జీవివి రాఘవరెడ్డి అభినందించారు.

## ఓటర్లందరూ నమోదు చేయించుకోవాలి

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 5)



కేంద్ర ఎన్నికల సంఘం వారి ఆదేశాల మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 6, 7, 8వ తేదీలలో కనిగిరి పట్టణ ఓటర్లందరూ తమ సచివాలయాల పరిధిలోనిత బూత్ లెవల్ అధికారులను సంప్రదించి మీ ఓటుకు సంబంధించిన ఎన్యుమరేషన్ ఫారమును తీసుకుని మీ యొక్క ఓటుకు సంబంధించి ఎన్యూమరేషన్ ధ్రువపత్రంలను తీసుకొని వెంటనే పూర్తిచేసి దిగువ తెలిపిన ధృపత్రాలు రెండు పాస్‌పోర్టు ఫొటోలు, ఆధార్ కార్డు, ఓటరు కార్డ్, బిఎల్‌ఓలు తెలిపిన మిగతా పత్రాలు బిఎల్‌ఓలకు అందజేసి 8వ తేదీ లోపు నమోదు చేయించుకోగలరని కోరారు. అలా నమోదు చేయని యడల మీ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉంది. కనుక ఎన్యూమరేషన్ కార్యక్రమమును పూర్తిచేసుకోగలరని తెలిపారు.

## సిపిఐ సీనియర్ కార్యకర్త కామ్రేడ్ కాకి రామయ్య మృతి నివాళులర్పించిన కమ్యూనిస్టు నాయకులు

(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, జులై 5)

మద్దిపాడు మండలం పెద్ద కొత్తపల్లి పంచాయతీ అంజయ్య నగర్ గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ కార్యకర్త కామ్రేడ్ కాకి రామయ్య (కర్ర) మృతి చెందడంతో ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి సిపిఐ నాయకులు నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ కాకి రామయ్య (కర్ర) జీవితాంతం కమ్యూనిస్టు పార్టీకి సేవలు అందిస్తూ, పనిచేసిన మహోన్నత వ్యక్తి అని సిపిఐ నాయకులు నల్లూరి వెంకటేశ్వర్లు కొనియాడారు కాకి రామయ్య (కర్ర) పార్టీ సభ్యత్వం తీసుకున్న దగ్గర నుండి మృతి చెందే వరకు కమ్యూనిస్టుపార్టీ సభ్యునిగానే కొనసాగారన్నారు. ఎన్ని ఆటంకాలు వచ్చినా పార్టీ ఇచ్చిన సిద్ధాంతాలకు కట్టుబడి పని చేశారన్నారు. 1967లో కామ్రేడ్ నల్లూరి అంజయ్య, ఎద్దు సుబ్బారావులతో అంజయ్య నగర్ (మాలపల్లె) మంచినీటి కోసం ప్రజలు కటకటలాడుతున్న సమయంలో బాపయ్య కుంట కోసం ఉద్యమంలో కాకి రామయ్య (కర్ర) పోరాడారని అన్నారు. నివాళులర్పించిన వారిలో జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కొత్తకోట వెంకటేశ్వర్లు, సంతనూతలపాడు నియోజకవర్గ కార్యదర్శి నల్లూరి మురళి, రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఎం సి వెంకటేశ్వర్లు, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పుటూరి ప్రకాష్‌రావు, నల్లూరి గోవిందరావు,





గోగినేనిరావు, బాపట్ల జిల్లా బత్తుల శామ్యూల్, ఆయన మృతదేహం పై ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. ఈసా రామకోటయ్య, చీకటి నాగేశ్వరరావు, మద్దులూరి అంజయ్య, మద్దులూరి అంజయ్య (జాన్ ), అంగలకుర్తి వెంకటరావు, నల్లజర్ల శ్రీను, కాకి రంగనాయకులు, రామయ్య కుమారులు హనుమంతరావు కుమార్తె ఎద్దు శ్యామల, పావులూరి సింగయ్య, పావులూరి అంజయ్య, కాకి రామాంజనేయులు, ఎద్దు అంజయ్య, ఎద్దు రమేష్, కొండయ్య, భారత కమ్యూనిస్టు పార్టీ పెద్దకొత్తపల్లి అంజయ్య నగర్, మారెళ్ళగుంటపాలెం, గ్రామ శాఖ ప్రజలు పాల్గొని నివాళులర్పించారు.



ప్రకాశం



మార్కాపురం



బాపట్ల

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

06.07.26 సోమవారం


# రాజధాని పై జగన్‌కు నిలకడ లేదు

## "మావిగన్" పేరుతో మరో మోసానికి తెరలేపారు

### మంత్రి సంధ్యారాణి ధ్వజం



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 5)**

పల్నాడు జిల్లా వినుకొండలో బ్రాహ్మణపల్లి గ్రామంలో నూతన ఎస్టీ గురుకుల బాలుర పాఠశాల భవన ప్రారంభోత్సవ సభలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాజధాని విషయంలో జగన్‌కు ఎలాంటి నిలకడ లేదని, అధికారం కోల్పోయిన తర్వాత ప్రజల మధ్య కాకుండా రాజకీయ నాటకాలతోనే కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. మంత్రి మాట్లాడుతూ గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగిందని, ప్రజలు ఒక సైకో పాలన నుంచి బయటపడి కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం నెలకొని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. రాజధాని అంశాన్ని ప్రస్తావిస్తూ, "ఒకరోజు విజయవాడే రాజధాని అంటారు. మరుసటి రోజు మూడు రాజధానులు అంటారు. ఇలా రోజుకో మాట మాట్లాడే వ్యక్తికి ఏ విషయంలోనూ నిలకడ లేదు. రాజధానిపై జగన్‌కు అసలు స్పష్టతే లేదు" అని విమర్శించారు. జగన్ గతంలో చెప్పిన "మాట తప్పను... మడమ తిప్పను" అనే వ్యాఖ్యను గుర్తు చేస్తూ, "రాజధాని విషయంలో మడమ తిప్పి, తిప్పి మడమే అరిగిపోయిందా జగన్? అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ వ్యాఖ్యలతో సభలో నవ్వులు విరిశాయి. ఇంకా తీవ్రంగా స్పందించిన మంత్రి, "మూడు రాజధానులంటాడు... మళ్లీ మరో మాట అంటాడు... ఆ తరువాత బట్టలు సర్దుకుని బెంగళూరుకు వెళ్లిపోతాడు. ఎక్కడైనా ఘటన జరిగితే అక్కడికి వచ్చి రాజకీయాలు చేస్తాడు" అంటూ జగన్ రాజకీయ వైఖరిని ఎద్దేవా చేశారు. అధికారం కోల్పోయిన రెండేళ్ల పాటు జగన్‌మోహన్‌రెడ్డి, ఆయన పార్టీ నాయకులు ఎక్కడున్నారో ప్రజలకు కనిపించలేదని మంత్రి వ్యాఖ్యానించారు. అయితే ఇటీవల మళ్లీ ప్రజల్లోకి వచ్చి కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నంలో భాగంగానే "మావిగన్" అంటూ మరో మోసానికి తెరలేపారని ▶ 4లో



# రూ.3 కోట్లతో నిర్మించిన గిరిజన బాలుర పాఠశాల భవనాన్ని ప్రారంభించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి

## రూ.6 కోట్ల అదనపు నిధులు ఇస్తామని మంత్రి హామీ

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 5)**

మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో రూ.3 కోట్ల వ్యయంతో 12 గదులు, అత్యాధునిక వసతులతో నిర్మించిన ప్రభుత్వ గిరిజన సంక్షేమ వసతి గృహ బాలుర పాఠశాల నూతన భవనాన్ని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వినుకొండకు చేరుకున్న మంత్రికి ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఘన స్వాగతం పలికారు. పాఠశాల భవన ప్రారంభం అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ.. గత ఐదేళ్ల వైఎస్ జగన్ పాలన విధ్వంసకరంగా సాగిందని, ఆ పరిస్థితుల నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే బయటపడుతున్నారని విమర్శించారు. గత ప్రభుత్వంలో గిరిజన వసతి గృహాలు, పాఠశాలల్లో విద్యార్థులకు కనీస భోజన పాత్రలు, తాగునీటి గ్లాసులు కూడా సరిగా అందుబాటులో లేవని ఆరోపించారు. రాజధాని అంశంలో వైఎస్ జగన్ ప్రజలను గందరగోళానికి గురి చేశారని, ప్రతిపక్ష హోదా కూడా లేని వారు ప్రజా సమస్యల కంటే రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రజలు భయాందోళనలు లేకుండా జీవిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ▶ 4లో

# సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, సౌకర్యాల కల్పన పై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

**బాలికల భద్రత కోసం అన్ని హాస్టళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం**
**గతంలో ఎన్నడూ లేని విధంగా వసతి గృహాల్లో ఔట్సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా శానిటేషన్ సిబ్బందిని నియమించాం**
**పేద విద్యార్థుల కోసం మా ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుంది**
**మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**
**నెల్లూరు జిల్లా కావలిలో సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మంత్రి స్వామి ఆకస్మిక తనిఖీలు**

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 5)**

సాంఘిక సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యం,భద్రత, సౌకర్యాల కల్పనపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం నెల్లూరు జిల్లా కావలిలో సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మంత్రి డాక్టర్ స్వామి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బాలికల వసతి గృహం, బాలికల కళాశాల వసతి గృహం 1,2 లలో మంత్రి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. హాస్టల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యం



మెరుగ్గా ఉండాలని సిబ్బందికి సూచించారు. నేటి సమాజంలో విద్య ఎంత విలువైందో విద్యార్థులకు మంత్రి తెలియజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యం,భద్రత, సౌకర్యాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. ఈ ఏడాది నుంచి విద్యార్థులకు బెడ్, నైట్ డ్రెస్, స్వెటర్స్ ఇస్తామని తెలిపారు. బాలికల భద్రత కోసం అన్ని హాస్టళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. గతంలో ఎన్నడూ ▶ 4లో

# సర్ కార్యక్రమంలో నిర్లక్ష్యం వహిస్తే సస్పెండ్ చేస్తాం

## జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత





**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జూలై 5)**

స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో నిర్లక్ష్యం చేస్తే సస్పెండ్ చేస్తామని బిఎల్వోలను జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత హెచ్చరించారు. ఆదివారం గిద్దలూరు పట్టణం, బేస్తవారిపేట మండలంలోని పందిళ్ళపల్లి, కంభం మండల కేంద్రంలో సర్ కార్య క్రమంలో జరుగుతున్న ఎన్యూమరేషన్ డిజిటలైజేషన్ ప్రక్రియను ఆమె పరిశీలించారు. కొన్ని కేంద్రాల్లో ఈ ప్రక్రియ ఇప్పటికి 30% కంటే తక్కువగా ఉందని దీన్ని ఏమాత్రం సహించేది లేదన్నా రు. గడువు సమయం చాలా తక్కువగా ఉన్నందున వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా దరఖాస్తు ఫారాలను తొందరగా పూర్తి చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించి ఈ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. పారదర్శక మైన ఓటరు జాబితా తయారు చేసేందుకు చేపట్టిన ఈ కార్యక్ర మాన్ని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహసిల్దార్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ▶ 4లో

# పొదిలిలో ఘనంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ

## నూతన కమిటీ ప్రమాణస్వీకారం వేడుక

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూలై 5)**

గత పాలక కమిటీ కాలపరిమితి గడువు ముగియడంతో ఇటీవల నూతనంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ పొదిలి శాఖ అధ్యక్షులుగా సోమిశెట్టి చిరంజీవి, కార్యదర్శిగా చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు, కోశాధికారిగా బండి అశోక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్న నేపథ్యంలో వినూత్నంగా ఈ సంవత్సరం మహిళా విభాగాన్ని కూడా ఏర్పరచి ఆ కమిటీకి సంబంధించి అధ్యక్షురాలిగా వై కిరణ్మయిని, కార్యదర్శిగా వరికూటి శిరీషను ఎన్నుకోవడం జరిగింది. ఆదివారం స్థానిక దర్శి రోడ్‌లోని మానవత కార్యాలయ భవనం నందు జిల్లా అధ్యక్షుడు కాకునూరి ఎలమందరెడ్డి ఆధ్వర్యంలో చైర్మన్ కాటూరి వెంకట నారాయణ బాబు సారధ్యంలో నూతన కమిటీ ప్రమాణస్వీకారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మానవత ఇప్పటి వరకు చేసిన కార్యక్రమాలు, రాబోయే రోజుల్లో చేయబోయేటువంటి కార్యక్రమాలు గురించి పలువురు ప్రసంగించారు. అనంతరం పలు ముఖ్య తీర్మానాలు గురించి చర్చించి ప్రమాణస్వీకారాన్ని నిర్వహించారు. ఈ

**అధ్యక్షుడిగా సోమిశెట్టి చిరంజీవి, కార్యదర్శి చిట్టంశెట్టి వెంకట కృష్ణారావు, కోశాధికారిగా అశోక్ బండి**




కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మువ్వల పార్థసారథి, కన్వీనర్ కల్లం వెంకట సుబ్బారెడ్డి, గౌరవ అధ్యక్షులు పేర్ల వెంకట శ్రీనివాసరావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు వీరారెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, శ్రావణి వెంకటేశ్వర్లు, యక్కలి శేషగిరిరావు, దాసరి గురుస్వామి, దాతలు ఆవుల కృష్ణారెడ్డి తండ్రి ఆవుల వెంకటసుబ్బయ్య, దర్శి మానవతా చైర్మన్ దేవకి ప్రసాద్, మానవత సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఇదే....**

ఆదివారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కమిటీ ప్రమాణస్వీకారం ▶ 4లో

# పొదిలిలో ఘనంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కమిటీ ప్రమాణస్వీకారం వేడుక



చేశారు. అధ్యక్షుడిగా సోమిశెట్టి చిరంజీవి, కార్యదర్శిగా చిట్టంశెట్టి వెంకట కృష్ణారావు, కోశాధికారిగా అశోక్ బండి, ఉపాధ్యాక్షుడిగా పమిడిమఱ్ఱి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శిగా భూమా సుమంత్, విద్యాశాఖ ప్రతినిధి గా బి వి రెడ్డి, వైద్యశాఖ ప్రతినిధిగా గూడూరి వినోద్, మీడియా ప్రతినిధిగా షేక్ బాజీ కరిముల్లా, పర్యావరణ కమిటీ మేడా నరసింహారావులు ఎన్నికయ్యారు.

**మహిళా కమిటీ ఇదే....**

అధ్యక్షురాలిగా వై కిరణ్మయి, కార్యదర్శిగా వి శిరీష, డైరక్టర్లుగా సోమిశెట్టి శ్రీదేవి, బెల్లంకొండ విజయలక్ష్మి, వినుకొండ శ్యామల, యం నారాయణమ్మ, ఈ చంద్రావతి, ఎస్ కె మయమూన్, ఓ షకీలా, సోమిశెట్టి రమాదేవి, టి అన్నపూర్ణ, విజయలక్ష్మి, సలోమి, ఎం సుగుణ కుమారిలు ఎన్నికయ్యారు.

**100 మంది పేదలకు బట్టలు పంపిణీ**

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయులు దోర్నాల వరలక్ష్మి, ఉడుముల పిచ్చిరెడ్డిల ఆర్థిక సహాయంతో 100 మంది పేదలకు బట్టలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. వీటిని నూతన కమిటీ అధ్యక్షుడు సోమిశెట్టి చిరంజీవి, కార్యదర్శి చిట్టంశెట్టి వెంకట కృష్ణారావు, కోశాధికారి అశోక్ బండి పొదిలి ఏఎస్ఐ సత్యనారాయణ ఇతర సభ్యుల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.

















# సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, సౌకర్యాల కల్పన పై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ



లేని విధంగా వసతి గృహాల్లో ఔట్సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా శానిటేషన్ సిబ్బందిని నియమించామన్నారు. పేద విద్యార్థుల కోసం తమ ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుందన్నారు. పేద పిల్లలు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పమని మంత్రి స్వామి అన్నారు.



# సర్ కార్యక్రమంలో నిర్లక్ష్యం వహిస్తే సస్పెండ్ చేస్తాం



# రూ.3 కోట్లతో నిర్మించిన గిరిజన బాలుర పాఠశాల భవనాన్ని ప్రారంభించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి



అమరావతి, పోలవరం వంటి కీలక ప్రాజెక్టులకు భారీ నిధులు లభిస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన సన్నబియ్యం భోజనం, యూనిఫాంలు, బూట్లు అందిస్తున్నామని, 'తల్లికి వందనం' పథకం ద్వారా ప్రతి విద్యార్థికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిలో ఉచిత సివిల్స్, గ్రూప్స్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశామని, గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో తాగునీరు, మరుగుదొడ్ల ఏర్పాటుకు రూ.60 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. మహిళల సాధికారత కోసం ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, డ్వాక్రా, మెప్మా రుణాలు అమలు చేస్తున్నామని తెలిపారు. వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విద్యాభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని మంత్రి కొనియాడారు. ఆయన విజ్ఞప్తి మేరకు బ్రాహ్మణపల్లి గిరిజన బాలుర పాఠశాలకు రక్షణ గోడ, డార్మిటరీ నిర్మాణాల కోసం సభా వేదికపైనే రూ.6 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే గిరిజన బాలికల కోసం ప్రత్యేక పాఠశాల ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తామని, 21 బొల్లాపల్లి మండలాల గిరిజనుల కోసం మరో పాఠశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో జీవీ ఆంజనేయులు 'శివశక్తి సేవా సంస్థ' ద్వారా తాగునీటి సదుపాయాలు కల్పించడాన్ని మంత్రి అభినందించారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎస్సీ, ఎస్టీలు తీవ్రంగా నష్టపోయారని, గిరిజన గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ప్లాన్ నిధులతో పాటు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను కూడా పక్కదారి పట్టించారని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో గంజాయి, గుట్కా విస్తరించాయని, నిరుద్యోగులకు ఉద్యోగాల పేరుతో మోసం చేశారని అన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం స్వర్ణాంధ్ర దిశగా పయనిస్తోందని, నారా లోకేష్ కృషితో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వచ్చి లక్షలాది ఉద్యోగాలకు మార్గం సుగమమైందని తెలిపారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలతో పాటు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. అమరావతి, పోలవరం నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని, విశాఖ ఉక్కు పరిశ్రమ మళ్లీ లాభాల బాట పట్టిందని చెప్పారు. ఈ సందర్భంగా వైసీపీ హయాంలో అసంపూర్తిగా నిలిచిపోయిన అంగన్వాడీ భవనాల పూర్తి కోసం నిధులు మంజూరు చేయాలని మంత్రి సంధ్యారాణిని జీవీ ఆంజనేయులు కోరారు. బ్రాహ్మణపల్లి గిరిజన గురుకుల పాఠశాలను దేశంలోనే ఆదర్శ విద్యాసంస్థగా తీర్చిదిద్దుతామని, ఇక్కడ చదివే విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, ఇంజినీర్లు కావాలని ఆకాంక్షించారు. పల్నాడు జిల్లా నుంచి మెరిట్ సాధించి ఐఏఎస్ పరీక్షలకు సిద్ధమవుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు తమ 'శివశక్తి ఫౌండేషన్' ద్వారా ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. అలాగే పాఠశాలకు రూ.6 కోట్ల నిధులు మంజూరు చేసిన మంత్రి గుమ్మడి సంధ్యారాణికి నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు, పలు శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది, కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజధాని పై జగన్‌కు నిలకడ లేదు

ధ్వజమెత్తారు. ప్రస్తుతం ప్రతిపక్ష హోదా కూడా లేని పార్టీ చేసే విమర్శలను ప్రజలు పట్టించుకోవడం లేదని పేర్కొన్న మంత్రి, కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమం, వారి ఆర్థిక అభ్యున్నతి, విద్యార్థుల భవిష్యత్తు కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని చెప్పారు. ఈ విషయాలను ప్రతిపక్షాలు గుర్తించాలని సూచించారు. "ప్రతిపక్షాలు గుర్తించకపోయినా ప్రజలు మాత్రం కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గుర్తుంచుకుంటారు. రాష్ట్ర అభివృద్ధి, సుస్థిర పాలన కోసం కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలిచి ఆశీర్వదిస్తారని విశ్వసిస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి పార్టీలు మరో 20 సంవత్సరాలు కలిసి పనిచేస్తాయి" అని మంత్రి సంధ్యారాణి ధీమా వ్యక్తం చేశారు.




# వై వి సుబ్బారావుకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

## ఘనంగా సత్కరించిన ఎస్టియు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జులై 5)

యర్రగొండపాలెం మండలం వీరభద్రపురం గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి జూన్ 30వ తేదీన ఉద్యోగ విరమణ పొందిన టెక్కలి వెంకట సుబ్బారావు ఉద్యోగ విరమణ సన్మాన సమావేశం స్థానిక అమ్మవారి శాల, ఇమ్మడిశెట్టి కళ్యాణ మండపం నందు మండల శాఖ అధ్యక్షులు కె శ్యామల అధ్యక్షన జరిగింది. గత 29 సంవత్సరాల పాటు ఉపాధ్యాయ వృత్తిని దైవంగా భావించి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ నిరంతరం కృషిచేసి పనిచేసిన ప్రతి పాఠశాలలో నిరంతరం పాఠశాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ పనిచేసిన ప్రతి పాఠశాలలో జాతీయ నాయకుల విగ్రహాలను ప్రతిష్టించి గ్రామస్తుల మన్ననలు పొంది ఉన్నతమైన వ్యక్తిత్వంతో మండల రిసోర్స్ పర్సన్ గా ప్రధానోపాధ్యాయులుగా పేద విద్యార్థుల అక్షరాస్యత కోసం తాను చేసిన సేవలు అమూల్యమైనవి అని వక్తలు కొనియాడారు. అలాగే క్రమశిక్షణ, నిబద్ధత ,నిజాయితీగల ఎస్టియు కార్యకర్తగా సంఘానికి అభివృద్ధి పథంలో నడిపించడంలో తమ యొక్క అమూల్యమైన సలహాలు సూచనలు ఇస్తూ ఎంతోగానో కృషి చేయడమైనది. ఉద్యోగ విరమణ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి పి ఆంజనేయులు, మార్కాపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ దేశానాయక్, గౌరవ అధ్యక్షులు డి రామదాసు, జే వెంకటేశ్వర్లు, దేవ ప్రసాద్, ఎం జె ప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్ ఎం పూర్ణయ్య, జిల్లా కార్యదర్శి మాలకొండ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి డి తిరుపతి నాయక్, మురళీ, గోపాల్, ఎం లక్ష్మీనారాయణ, పార్ధసారథి, అబ్దుల్ కలాం, ఆంజనేయులు, గుల్సాన్ బేగ్, రిటైర్డ్ ఎంప్లాయ్ అధ్యక్షులు బాదరయ్య, సుభాకరరావు, వైవి సుబ్బారావు శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, తదితరులు ఘనంగా సత్కరించారు.

# క్షేత్రస్థాయిలో ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జులై 5)

ఓటరు జాబితాల నవీకరణలలో భాగంగా చేపడుతున్న స్పెషల్ ఇన్‌టెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)ను మరింత వేగవంతం చేయాలని పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గం ఇఆర్ఓ ఎస్ లవన్న అన్నారు. ఆదివారం మండలంలోని కడవకుదురు గ్రామంలో పోలింగ్ కేంద్రంలైన 266, 267, 268 నందు జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను మండల తహశీల్దార్ జె ప్రభాకరరావుతో కలసి ఎస్ లవన్న ఇంటింటికి వెళ్ళి క్షేత్ర స్థాయిలో స్వయంగా పరిశీలించారు. రోజు వారీగా జరుగుతున్న పని పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్ డిజిటలైజేషన్ త్వరగా పూర్తి చేయాలని బిఎల్ఓలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జె ప్రభాకరరావు, విఆర్ఓ పివిఎస్ కళ్యాణ్, బిఎల్ఓలు ఐ వెంకటరావు, భరత్ కుమార్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకమైన ఓటర్ జాబితానే లక్ష్యంగా అధికారులు పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ విజయ సునీత



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 5)

పారదర్శకమైన ఓటర్ జాబితా తయారు చేయడమే లక్ష్యంగా అధికారులు, బిఎల్ఓలు, ఇతర సిబ్బంది పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత తెలిపారు. ఆదివారం మార్కాపురం పట్టణంలోని తూర్పు వీధి, రాఘవేంద్ర స్వామి టెంపుల్, భగత్ సింగ్ కాలనీ ఇతర ప్రాంతాల్లో సర్ కార్యక్రమంలో జరుగుతున్న ఎన్యూమరేషన్ డిజిటలైజేషన్ ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ అనుమానాలు నివృత్తి చేసి వారి దగ్గర నుంచి ఫారాలు తీసుకొని అదే రోజు డిటిలైజేషన్ చేయాలన్నారు. అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా చూడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. సమయం తక్కువగా ఉన్నందున ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 5)

ప్రతి నెల మొదటి ఆదివారం వాకర్స్ ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఈ ఆదివారం ఒంగోలు రంగారాయుడుచెరువు నందు శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో 150 మంది పేషెంట్లు పాల్గొని ఉచితంగా బిపి, షుగర్, ఈసీజీ, హెచ్. బి, ఎముకల పట్టుత్వ సాంద్రత పరీక్ష, ఆధునిక కంటి పరీక్షలు ,పాదాల నరాల స్పర్శ పరీక్ష, ఊపిరితిత్తుల సామర్థ్యపు పరీక్షలు లాంటి సుమారు ఏడు వేల రూపాయల విలువగల పరీక్షలు ఉచితంగా పొందడం జరిగింది. ఈ వైద్య శిబిరం నందు సీనియర్ చీఫ్ జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జన్ డాక్టర్ చాపల వంశీ కృష్ణ ,ప్రముఖ జనరల్ మెడిసిన్ అండ్



డయాబెటాలజీ వైద్య నిపుణులు సానల ధీరజ్ బాబు , కంటి వైద్య నిపుణులు డాక్టర్ పురాణపు మహిత ,పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కలంకుంట్ల గంగా సాగర్ రెడ్డి ,రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కొప్పోలు సౌమిత్ర పల్లవ్ , దంత వైద్య నిపుణులు డాక్టర్ కగ్గా చైతన్య ప్రియ అందరినీ పరీక్షించి తగిన సూచనలు, సలహాలు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో అమెరికాలో వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని యశ్విత వాలంటీర్‌గా పాల్గొని వైద్యుల బృందంతో కలిసి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించడంతో పాటు, శిబిరం నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు.

# నవీన భారతదేశ స్వాప్నికుడు స్వామి వివేకానంద చిన్మయ మిషన్ ప్రబోధకులు స్వామి సత్యాత్మానంద

## విద్యార్థులతో శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులు కళకళ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 5)

ఆధ్యాత్మికత శాస్త్ర సాంకేతికత కలగలిసిన అసమానతకు తావులేని నవీన భారత దేశాన్ని స్వామి వివేకానంద కాంక్షించారని చిన్మయ మిషన్ ప్రబోధకులు స్వామి సత్యాత్మానంద పేర్కొన్నారు. ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం తోడ్పాటుతో శ్రీగిరి గో క్షేత్ర భవన్‌లో ఆదివారం ఏర్పాటైన శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులలో స్వామి సత్యాత్మానంద పాల్గొని స్వామి వివేకానంద జీవిత విశేషాలను విద్యార్థులకు సుబోధకంగా తెలియ చెప్పారు. సేవాభావం ప్రాముఖ్యత గురించి స్వామి సత్యాత్మానంద విద్యార్థులకు చాటి చెప్పారు. స్పష్టమైన ఉచ్చారణ జ్ఞానం ఎంత ముఖ్యమో ఆయన వివరించి చెప్పారు. పేర్నమిట్ట ఎంపిపిఎస్ మెయిన్ స్కూలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరు కావడంతో శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులు కళకళలాడాయి. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి మాట్లాడుతూ విద్యార్థులకు నైతిక విలువలతో పాటు క్రమశిక్షణ, సత్ప్రవర్తన భారతీయ సాహిత్య సంస్కృతుల పట్ల ఒక అవగాహన కలిగించేందుకు శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులు దోహదం చేస్తాయని వెల్లడించారు. ప్రతి ఆదివారం ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి 11 గంటల వరకు జరిగే శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులను విద్యార్థులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆలూరు ఝాన్సీ రాణి కోరారు. శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యేలా కృషి చేసిన ఉపాధ్యాయులను ఆలూరు ఝాన్సీ రాణి అభినందించారు.





# రిటైర్డ్ ఉద్యోగులకు, ఎన్జీవోలకు ప్లాట్ల హద్దులు చూపించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 5)

విజయనగర్ కాలనీని ఆనుకొని ఉన్నటువంటి రైల్వే స్థలంలో రిటైర్డ్ ఉద్యోగులకు, ఎన్జీవో లకు హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీ ద్వారా కొనుగోలు చేసుకుని ప్లాట్లు వేసుకోవడం జరిగింది వారికి హద్దులు చూపించే కార్యక్రమం చేపట్టామని. స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు అన్నారు. హౌసింగ్ బోర్డును ఆనుకొని ఉన్న కొండ ప్రాంతం రైల్వే స్థలంలో గత 30 సంవత్సరాల క్రితం రైల్వే అధికారులు ఎన్జీవోస్ కో-ఆపరేటివ్ సొసైటీ వారికి మార్కెట్ వ్యాల్యూ ప్రకారం డబ్బులు కట్టడం జరిగిందని అన్నారు. అయితే 1984వ సంవత్సరంలో కొంతమందికి పట్టాలు మంజూరు చేశారని, మరో కొంతమందికి పట్టాలు ఉన్నాయని వస్తున్నారని రెవిన్యూ అధికారుల ద్వారా వాటిని పరిశీలింప చేసి అసలైన లబ్ధిదారులకు న్యాయం చేసే విధంగా పరిశీలిస్తున్నామని అన్నారు. రైల్వే లేఔట్ లో ఆక్రమణలు గుర్తించామని వాటిని కూడా తొలగిస్తామని అన్నారు. ఉద్యోగులు వారు కేటాయించిన స్థలాలలో వెంటనే నిర్మాణాలు చేపట్టాలని, మౌలిక వసతులను కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఖాళీగా ఉన్న స్థలాలలు ఆక్రములు గురి అయితే మరల మా స్థలాలు పోయినయి అని వస్తే ఉపయోగం ఉండదని అందువలన లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలు చేపట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, ఎమ్మార్వో సిహెచ్ కృష్ణమోహన్, కమిషనర్ టి కృష్ణయ్య, ఎన్జీవో హౌసింగ్ సొసైటీ సభ్యులు, స్థానిక తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.





## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 6)**
మార్కాపురం కలెక్టరేట్లో ఈ నెల 6వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి 1 గంటల వరకు జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వారి సమస్యలను అర్జీల రూపంలో స్పష్టంగా రాసుకొని అధికారులకు అంద జేయాలన్నారు. అదే విధంగా 1100 నెంబర్ కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతో పాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చు అన్నారు. అలాగే అర్జీదారులు మీకోసం.ఏపీ.జీవోవి.ఇన్ వెబ్సైట్లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## మత్స్యకారులను క్షేమంగా తీరానికి చేర్చాం

**తక్షణమే స్పందించి మత్స్యకారుల ప్రాణాలు కాపాడిన ఒడిశా ప్రభుత్వానికి కృతజ్ఞతలు**
**ఏపీ అధికారులకు అభినందనలు**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, జులై 5)**
ఒడిశా తీరంలో చిక్కుకున్న విశాఖ మత్స్యకారులను సురక్షితంగా తీరం చేర్చామని విశాఖ జిల్లా ఇంఛార్జి మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. ఆదివారం ఉదయాన్నే మత్సకారుల గల్లంతు విషయం తెలుసుకున్న మంత్రి డీఎస్ బీవీ స్వామి విశాఖ జిల్లా కలెక్టర్, సీపీతో ఫోన్లో మాట్లాడారు. గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేయాలని, మత్స్యకారులకు తక్షణ సహాయ చర్యలు అందించాలని ఆదేశించారు. సాయంత్రానికి మత్స్యకారుల ఆచూకీ లభించడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. మత్స్యకారుల ప్రాణాలు కాపాడిన ఒడిశా ప్రభుత్వానికి కృతజ్ఞతలు, ఏపీ అధికారులకు మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అభినందనలు తెలిపారు. మత్స్యకారులను స్వస్థలానికి చేర్చేందుకు చర్యలు చేపట్టామని మంత్రి తెలిపారు.

## మాజీ రాష్ట్రపతి వెంకయ్య నాయుడు జీవన ప్రస్థానంపై పుస్తక ఆవిష్కరణ







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 5)**
నెల్లూరులోని గొలగమూడి రోడ్డులో కన్వెన్షన్ హాల్లో భారత మాజీ రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు జీవన ప్రస్థానాన్ని ఆవిష్కరిస్తూ సీనియర్ పాత్రికేయులు మాశర్మ రచించిన వెంకయ్య "నాయకుడు" పుస్తక పరిచయ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి , నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, పలువురు ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.

# క్రాంతి మాదిగ కేసులో కనీస సెక్షన్ లు కూడా మార్చలేదు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 5)**
శవం కనిపించని కాపు సాయి కృష్ణ కేసులో సీఐ నాగరాజును అరెస్ట్ చేసిన కూటమి ప్రభుత్వము వీడియో సాక్ష్యం ఉన్న క్రాంతి మాదిగ కేసులో కనీస సెక్షన్ లు కూడా మార్చలేదు. ప్రశ్నిస్తే రావన్ లాంటి వారి పై రాజా ద్రోహం కేసులు పెట్టిస్తు అరెస్టులు చేస్తున్న కూటమి ప్రభుత్వం. క్రాంతి మాదిగ కేసులో కూడా ఖాకి నయుమ్ నాగరాజును అరెస్ట్ చేయాలి. దళిత హక్కుల పరిరక్షణ సమితి నేత నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఆదివారం విజయవాడలో స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో క్రాంతి మాదిగ బాలవర్ణము కేసులో కూటమి ప్రభుత్వం కుల వివక్ష అనే అంశము పై దళిత హక్కుల పరిరక్షణ సమితి నీలం నాగేంద్ర రావు మాట్లాడుతూ రౌడి షీటర్ కాపు సాయి క్రిష్ణను కృష్ణ లంక పోలీస్ స్టేషన్లో కిరాతకంగా చంపి బూడిద కూడా మిగల్చకుండా కనపడకుండా చేసిన కేసులో కాకి నాయుమ్ సిఐ నాగరాజును అరెస్ట్ చేసిన కూటమి ప్రభుత్వము. వీడియో ఆధారాలు ఉన్నా రెండు వారాల నుండి విచారణ జరిపి కూడా క్రాంతి మాదిగ బలవన్మరణం కేసులో బి.యన్. ఎస్.108, యస్.సి.యస్.టి.యాక్ట్ చట్టములను మార్చలేదని సాయి క్రిష్ణ కేసులో లాగానే క్రాంతి మాదిగ కేసులో కూడా నాగరాజు తో పాటు పోలీస్ అధికారులను అరెస్ట్ చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్ర రావు డిమాండ్ చేశారు .బి.యన్. ఎస్.108, యస్.సి, యస్.టి యాక్ట్ చట్టాలను మార్చలేదని సాయి క్రిష్ణ కేసులో లాగానే క్రాంతి మాదిగ కేసులో కూడా నాగరాజుతో పాటు పోలీస్ అధికారులను అరెస్ట్ చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. రాజ్యాంగ చట్టాలను అమలు చెయ్యటానికి ఏర్పాటు చేసిన రక్షణ నిలయాలు కొంతమంది సిఐ నాగరాజు లాంటి యమకింకారుల వల్లన మృత్యు కృహారాలుగా మారాయి అన్నారు. పోలీస్ అధికారులు చట్టవ్యతిరేకముగా పని చేస్తూ ప్రజల పాలిట భక్ష భటులుగా మారారన్నారు. విజయవాడలో గంజాయి అక్రమ రవాణా రౌడీయిజం అణిచివేసే పేరిట పోలీస్ అధికారులు కొందరు రౌడి షీటర్స్, సస్పెక్ట్ షీటర్లు ను తమకు కనుసంచలనలో ఉంచుకుంటు ల్యాండ్ సేటలేమెంట్ కూడా చేస్తున్నారు అన్నారు. ఈ క్రమంలోనే కృష్ణలంక పోలీస్ స్టేషన్లో మార్కాపురం నుండి వారెంట్ మీద తీసుకొచ్చిన సాయి కృష్ణ ను కోర్ట్లో హాజరు పరచకుండా కృష్ణలంక సిఐ నాగరాజు మరి కొంత మంది కూటమి ఖాకీలు కిరాతకంగా చంపి చివరకు బూడిద దొరకకుండా మాయం చేశారన్నారు. రౌడి షీటర్ సాయి కృష్ణ కేసులో బూడిద లేకపోయినా కిరతక ఖాకి కర్కోటకుడు సిఐ నాగరాజును అరెస్ట్ చేసి జైలుకు పంపించిన కూటమి ప్రభుత్వం వీడియో సాక్ష్యం ఉన్నపటికీ క్రాంతి మాదిగ బలవన్మరణంలో కనీస సెక్షన్స్ కూడా మార్చలేదు అన్నారు. తాము విజయవాడ పోలీస్ కమీషనర్ని ఈ విషయం పై సంప్రదించగా ఉత్తర ాజూ సత్యానంద్ను కేస్ విచారణ నిమిత్తం నియమించారన్నారు. క్రాంతి మాదిగ కుటుంబ సభ్యులను సెల్ఫీ వీడియోను స్వాధీనం చేసుకున్న ఉత్తర ఏసిపి సత్యానంద్ చట్ట ప్రకారం ఇంతవరకు ఈ కేసులో సెక్షన్లను మార్చలేదు అన్నారు. ఎస్సీ, ఎస్టీ, అమెండ్మెంట్ యాక్టు 2015 ప్రకారం జిఓ నెంబర్ 1 ప్రకారం ఎస్సీ, ఎస్టీ కేసులను కేస్ కట్టి ఎఫ్ఐఆర్ చెయ్యలని కేంద్ర ప్రభుత్వం జిఓ విడుదల చేసిందన్నారు. కృష్ణలంక సిఐ నాగరాజు వందల కోట్ల అక్రమ ఆస్తుల పై రాష్ట్ర ప్రభుత్వం ఏసిబి విచారణ చేపించాలన్నారు. ఖాకి నయుమ్ నాగరాజును సాయి కృష్ణ కేసులో వేసిన సిట్ కేస్ నుండి రక్షించాటనికి డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పవన్ కళ్యాణ్ కనుసన్నల్లో వేసినట్లు ఉందన్నారు. కృష్ణలంక సిఐ నాగరాజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ డిజీపి ఒంగోలుకు చెందిన నండూరి సాంబశివరావుకు దగ్గర బంధువు కావటంతో కాపు నాయకులు ఎవ్వరు కూడా నోరు ఎత్తడం లేదన్నారు. మాదిగల అందరికి పెద్ద మాదిగ ను అంటున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సాటి కమ్మ కులమునకు చెందిన ప్రశ్న యు ట్యూబ్ ఛానల్ రావన్ పై కాపు పవన్ కళ్యాణ్ సానుభూతి పై రాజాద్రోహం కేస్ పెట్టించటం కూటమి ప్రభుత్వం ఖాఖి ఎమర్జెన్సీ పాలనకు దర్పణం అన్నారు. క్రాంతి మాదిగ బలవన్మరణం కేసులో కూటమి ప్రభుత్వ కుల వివక్ష రాష్టంలో ఎస్సీ, ఎస్టీ ప్రాణాలకు విలువ లేదు అని ఎస్సీ, ఎస్టీ చట్టాలకు తూట్లు పొడుస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోమ్ మంత్రి రాజ్యాంగ నిపుణురాలు మాదిగ కుల దేవత వంగలపూడి అనిత అద్భుత పాలనకు నిదర్శనం అని నీలం నాగేంద్రరావు విమర్శించారు. ఈ కార్యక్రమనికి దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కరవది సుబ్బారావు సమావేశంలో అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన జాతీయ అధ్యక్షుడు కొరివి వినయ్ కుమర్, బహుజన చైతన్య సమితి రాష్ట్ర కన్వీనర్ చింతపల్లి గురు ప్రసాద్, పీవీర్ మాల మహానాడు రాష్ట్ర కన్వీనర్ దారా అంజయ్య, క్రాంతి మాదిగ తండ్రి ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పెరిపోగు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## మైదుకూరులో కార్డన్ సెర్చ్ రికార్డులు లేని 28 వాహనాలు స్వాధీనం

**అనుమానితులు, పాత నేరస్థుల ఇళ్లలో తనిఖీలు**
**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు**






**(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, జులై 5)**
జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ఆదివారం తెల్లవారుజామున మైదుకూరు పట్టణ పరిధిలోని సర్వాయపల్లి రోడ్డులో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పాత నేరస్తులు, అనుమానితుల ఇళ్లలో, అనుమానిత ప్రాంతాల్లో వేటకొడవళ్లు, బాంబులు, నిషేధిత ఆయుధాల కొరకు అణువణువు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాల రికార్డులను పరిశీలించారు. తనిఖీల్లో రికార్డులు లేని 28 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. తక్కువ ధరకు ఇస్తున్నారని రికార్డులు లేని వాహనాలు కొనుగోలు చేయ వద్దని, కొనుగోలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు సూచించారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు, రెడ్ శాండల్ స్మగ్లర్లకు, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామస్థులు ఎవరూ ఎలాంటి గొడవలకు పాల్పడకుండా మీరు మీ పనులు చేసుకుంటూ ఆర్థికంగా ఎదిగి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి లేదా అనుమానితుల సమాచారాన్ని డయల్ 112 ద్వారా పోలీస్ శాఖకు సమాచారమివ్వాలని సూచించారు. కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్లో మైదుకూరు అర్బన్ ఇన్స్పెక్టర్ కె రమణారెడ్డి, ఎస్ఐ వెంకట రమణ, సిబ్బంది పాల్గొన్నారు.





## జిల్లా యువజన సంఘం అధ్యక్షులుగా సన్నుతి హేమంత్

**సెక్రటరీగా అయ్యపు మనోజ్**
**ట్రెజరర్ గా పైడిమరి సురేష్ బాబు**
**వర్కింగ్ ప్రెసిడెంట్గా దొంతు సతీష్ నియామకం**



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జులై 5)**
కడప జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం (రూరల్) అధ్యక్షులుగా సన్నుతి హేమంత్, సెక్రటరీగా అయ్యపు మనోజ్, ట్రెజరర్గా బద్వేల్ పట్టణానికి చెందిన పైడిమర్రి సురేష్ బాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్గా దొంతు సతీష్లను నియమిస్తూ ఆర్యవైశ్య జిల్లా సంఘం (రూరల్) అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ ప్రకటించడం జరిగింది. నూతన కమిటీగా ఎన్నికైన యువజన సంఘం కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరు జిల్లాలో ఆయా స్థాయి, మండల స్థాయిలో ఆర్యవైశ్యుల సమస్యలను గుర్తించి ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ఎప్పటికీ అందుబాటులో ఉండే విధంగా ఉండాలని జిల్లా అధ్యక్షులు, కమిటీ ఉండాలని తెలియజేయడం జరిగింది. కడప జిల్లా రూరల్ యువజన సంఘం అధ్యక్షులు, కమిటీ సభ్యులకు జిల్లా స్థాయిలో పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, నాయకులు, వివిధ సంఘాల పెద్దలు పలువురికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, జూలై 5)**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. ఆదివారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహణ పై జిల్లా కలెక్టర్ ఆర్‌డిఓలు, తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా పారదర్శకంగా, తప్పులు లేకుండా చేయాలని ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న ఇంటింటా సర్వేని, ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను అధికారులు పరిశీలించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సక్రమంగా నమోదు చేసు కొనేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని, ఈ గడువు లోపల బియల్‌ఓలు వారికి అందిన ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తిగా పరిశీలించి డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. మ్యాపింగ్ ప్రక్రియ వేగంగా చేపట్టాలని తెలిపారు. ప్రతి బూత్ పరిధిలో ప్రత్యేక సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయడమైనదని, ఓటర్లు సహాయ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఓటర్లు వారికి సమీపంలోని 'సర్' సహాయ కేంద్రాన్నిసందర్శించి, ఎన్యూమరేషన్ ఫారం ను పూరించి అందజేయాలని తెలిపారు. ఫారం పూరించడంలో, డిజిటలైజేషన్ ప్రక్రియలో ఓటర్లు సహాయం పొందవచ్చునని, పూర్తిగా నింపిన ఎన్యూమరేషన్ ఫారంను మీ బూత్ లెవల్ ఆఫీసర్‌కు వెంటనే అందజేయాలని తెలిపారు. ఓటర్లు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకొని, తమ ఎన్యూమరేషన్ ఫారాన్ని వీలైనంత త్వరగా సమర్పించాల్సిందిగా తెలిపారు.

# "జీవి" మా అన్నయ్య

## వినుకొండ సభలో మంత్రి గుమ్మడి సంధ్యా రాణి

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జూలై 5)**



రాజకీయాలు అంటేనే విమర్శలు, ప్రతివిమర్శలతో వేడెక్కే వాతావరణం కనిపిస్తుంది. కానీ, వినుకొండ మండలం బ్రాహ్మణపల్లిలో జరిగిన ప్రభుత్వ గురుకుల బాలుర పాఠశాల భవన ప్రారంభోత్సవ సభలో మాత్రం సరికొత్త, అరుదైన ఆత్మీయ దృశ్యం ఆవిష్కృతమైంది. ఒకరు రాష్ట్ర మంత్రి, మరొకరు ప్రభుత్వ చీఫ్ విప్... కానీ ఆ వేదిక పై వారిద్దరూ ప్రజా ప్రతినిధులుగా కాకుండా, కల్మషం లేని 'అన్నా-చెల్లెళ్లు'గా సంబోధించుకుంటూ సభలో సరికొత్త జోష్ నింపారు. రాష్ట్ర మహిళా శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ "జీవి ఆంజనేయులు మా అన్నయ్య" అసెంబ్లీలో మేమిద్దరం పక్కపక్కనే కూర్చుంటాం. ఎప్పుడు కలిసినా ఎంతో ఆప్యాయంగా 'చెల్లెమ్మా' అని పలకరిస్తారు అంటూ తమ అనుబంధాన్ని పంచుకోవడంతో సభ చప్పట్లతో మారుమోగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అసెంబ్లీలోని మహిళా ప్రజాప్రతినిధులందరికీ అన్నగా పట్టుచీరలు, పసుపు-కుంకుమలు ఇచ్చి గౌరవించిన జీవి ఆంజనేయుల మంచితనమే ఆయనను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించిందని ఆమె కొనియాడారు. వినుకొండకు నాయకుడు కాదు, ఒక మంచి సేవకుడు దొరికాడని, శివశక్తి ఫౌండేషన్ ద్వారా ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు అమోఘమని మంత్రి ప్రశంసించారు. వినుకొండ నియోజకవర్గానికి తన శాఖల తరపున ఎప్పుడు ఏ అవసరమున్నా అన్ని విధాలా అండగా ఉంటానని 'చెల్లెలి'గా అభయమిచ్చారు. మంత్రి ఆత్మీయతకు అంతే సమానంగా స్పందించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు మా చెల్లెమ్మ సంధ్యారాణి చాలా మంచి మనసున్న వ్యక్తి. పిలవగానే ఆదివారం అని కూడా చూడకుండా వినుకొండకు విచ్చేశారు అంటూ కృతజ్ఞతలు తెలిపారు. కేవలం భవనాన్ని ప్రారంభించడమే కాకుండా, పాఠశాలలో డార్మెటరీ, తదితర వసతులు కల్పిస్తానని ఆమె భరోసా ఇవ్వడం వినుకొండ ప్రజల అదృష్టమన్నారు. కూటమి ప్రభుత్వంలో తామంతా ప్రజా ప్రతినిధులుగా కాకుండా, ఒకే కుటుంబ సభ్యులుగా కలిసిమెలిసి ప్రజాసేవలో ముందుకు సాగుతున్నామని ఈ 'అన్నా-చెల్లెళ్ల' సంభాషణ ద్వారా వారు నిరూపించారు.



# దువ్వా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూలై 5)**

నెల్లూరు జిల్లా కసుమూరు దర్గా నందు ఒంగోలు వాస్తవ్యులు కాలే వెంకటేశ్వర్లు మొక్కులు మేరకు దువ్వా కార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పాల్గొని దువ్వా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు టీడీపీ టౌన్ నాయకులు పాల్గొన్నారు.





# శ్రీ రామస్వామి గుడి ప్రతిష్టా మహోత్సవంలో వైపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు





**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జులై 5)**

మండలంలోని ప్రగల్లపాడు గ్రామంలో నిర్వహించిన రామస్వామి గుడి ప్రతిష్ఠా మహోత్సవం కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో, సుభిక్షంగా జీవించాలని, రైతాంగం పంటలతో పచ్చగా కళకళలాడాలని, యువతకు మంచి భవిష్యత్తు కలగాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం నిండాలని శ్రీ రామస్వామి వారి ఆశీస్సులు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ నందు ఉత్సాహంగా పాల్గొంటున్న మార్కాపురం మండల ఓటర్లు తహశీల్దార్ కె చిరంజీవి



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 5)**

మార్కాపురం మండలంలోని ఓటర్లు అందరూ ఎలక్షన్ కమిషన్ వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమమును అన్ని పోలింగ్ కేంద్రాలలో చాలా ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాములోని 51 పోలింగ్ కేంద్రాలలో 41672 ఓటర్లకు గానూ 26283 ఓటర్లు 63% నమోదు చేసుకున్నారు. ఇంకనూ 15389 ఓటర్లు నమోదు చేసుకోవాల్సి ఉంది. ఈ నెల 14వ తేది వరకు అవకాశం ఉంది, కావున మిగతా ఓటర్లు అందరూ వారి ఓటు యొక్క వివరములుతో ఫారలును సంబంధిత బిఎల్‌ఓలకు ఇవ్వాలని మండలములో విస్తృత పర్యటన చేసిన తహసీల్దార్ కె. చిరంజీవి తెలియజేసారు. అలాగే మిగతా పని త్వరీతిగతిన పూర్తి చేయాలని బీఎల్‌వోలను, సూపర్వైజర్‌లను ఆదేశించారు.

# సర్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తాటిపర్తి





**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జులై 5)**

మండలలోని ప్రగల్లపాడు గ్రామంలో నిర్వహించిన సర్ అవగాహన కార్యక్రమంలో యర్రగొండపాలెం ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు సర్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, ఓటరు జాబితా సవరణలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని తమ వివరాలను సరిచూసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హులైన ఓటరు తమ హక్కును పరిరక్షించుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల వైసీపీ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పలు వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే నాగేశ్వరరావు









**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 5)**

ఆదివారం వలేటివారిపాలెం గ్రామంలో నాయీబ్రాహ్మణుల ఆహ్వానం మేరకు శ్రీశ్రీశ్రీ నాగార్పమ్మ పొంగళ్ళు కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. కందుకూరు పట్టణంలోని కళ్యాణ మండపంలో వలేటి వెంకట నిఖిల్, దేవిసుహిత రిసెప్షన్ వేడుకకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు హాజరై వధూవరులకు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, టిడిపి నాయకులు కాకుమాని హర్ష, చుండి అక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.





## మాజీ ఎమ్మెల్యేను కలిసిన జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షులు ఆకుపాటి

(షణ్ముఖ వెలుగు, పామూరు, జులై 5)

మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌ను ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ ఆదివారం పందిర్లపల్లి లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు పలు విషయాలు చర్చించుకున్నారు.

### వడ్రణం హరిబాబు నాయుడుని కలిసిన ఆకుపాటి వెంకటేష్

గుంటూరు డిసిఎంఎస్ చైర్మన్ వడ్రణం హరిబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.

## షెడ్యూల్డ్ పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు, స్కీం వర్కర్లకు

# రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కనీస వేతనాలను అమలు చేయాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు డిమాండ్







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 5)

గత 15 ఏళ్ళుగా షెడ్యూల్డ్ పరిశ్రమలలో పనిచేస్తున్న అసంఘటితరంగా కార్మికులకు, వివిధ ప్రభుత్వ స్కీమ్ లలో పనిచేస్తున్న అంగన్వాడి, ఆశా, వివోఏ, మధ్యాహ్న భోజన కార్మికులకు,ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు కావటం లేదని సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం కందుకూరు పట్టణంలోని నారాయణ జూనియర్ కాలేజీలో సిఐటియు ఉలవపాడు, వలేటివారిపాలెం, గుడ్లూరు, లింగసముద్రం మండలాల సిఐటియు నాయకత్వ శిక్షణా తరగతులు జరిగాయి. ఈ తరగతులకు సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఈ క్లాసులను ప్రారంభిస్తూ సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1948 లోనే కనీస వేతనాల చట్టం వచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వం నియమించిన న్యాయమైన వేతనాలను యజమాని చెల్లింపు అతని సామర్థ్యం తో నిమిత్తం లేకుండా పనిచేసిన దానికి కార్మికులకు ప్రతిఫలంగా ఇచ్చేది కనీస వేతనం అని పేర్కొన్నారు. కనీస జీవన అవసరాలకే కాక, కార్మికుల సామర్థ్యం,సంరక్షణ, విద్యా, ఆరోగ్యం, కనీస వేతనం గా సమకూర్చాలని కనీస వేతనాల చట్టం పేర్కొన్నది. అందుకు అనుకున్నాంగానే కనీస వేతనాలు నిర్ణయించే అధికారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చిందని పేర్కొన్నారు. 1957లో కార్మిక మహాసభ కూడా కనీస వేతనాలకు మార్గదర్శకాలను రూపొందించింది. కనీస స్థాయి పనిలో ఉన్న అటెండర్, స్వీపరు, అన్ స్కిల్డ్ కార్మికులకు లెక్క ప్రకారం 28,172 ఇవ్వాల్సి వస్తుంది. కార్మిక సంఘాలన్నీ కార్మికులకు కనీసం 26 వేలు కనీస వేతనాన్ని సాధించే దానికి పోరాడుతున్నవి. ఈ లెక్క ప్రకారం ఆంధ్రప్రదేశ్లో షెడ్యూల్డ్ ఎంప్లాయ్మెంట్ పనిచేస్తున్న 50 లక్షల మంది కార్మికులకు కనీసం 26 వేల వేతనం నేటికి అమలు కావట్లేదు. ప్రధానంగా 2006 2007 తర్వాత ఐదు సంవత్సరాలకు ఒకసారి పెరగాల్సిన వేతన సవరణ అప్పటినుండి ఆగిపోయింది. ఇప్పటికి మూడుసార్లు జరగాల్సిన వేతన సవరణ నేటికీ జరగలేదు. దీనివలన కార్మికులు తన వేతనంలో 12,154 రూపాయలు నష్టపోతున్నారని నాయకులు పేర్కొన్నారు. ఇటీవల కర్ణాటక ప్రభుత్వ 26వేలుకి వేతనం పెంచిందని, హర్యానాలో, తమిళనాడులో, తెలంగాణలో కూడా కనీస వేతనాలు పెరిగాయని తెలిపారు. 2007 నుండి అధికారంలో ఉన్న కాంగ్రెస్, టిడిపి, వైసిపి, నేడు టిడిపి జనసేన బిజెపి లతో కూడిన కూటమి ప్రభుత్వాలు కార్మికులకు కనీస వేతనాలు పెంచకుండా 50 లక్షల మందికి తీవ్ర అన్యాయం చేశాయని పేర్కొన్నారు. ఆ మేరకు యజమానులకు లాభాలను కూడా పెట్టాయి. కార్మికులకు విడిఏ ఉన్నప్పటికీ,ధరలు పెరిగినంత స్థాయిలో అది ఉండనందున కార్మికుల నిజ వేతనాలు కోతకు గురవుతున్నాయని పేర్కొన్నారు. పనిచేసే కార్మికులకు కుటుంబ పెరుగుతుంటాయని, ఇటువంటి పరిస్థితుల్లో ఐదు సంవత్సరాలకు ఒకసారి వేతన సవరణ తప్పకుండా జరగాలని, అందుకు కార్మికులు ఐక్యమై 26వేలు కనీస వేతన సాధన కోసం గట్టిగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు. కనీస వేతనాల సాధనకు సిఐటియు ఆధ్వర్యంలో జరిగే క్యాంపియన్ కార్మికులందరూ పాల్గొనాలని సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ పేర్కొన్నారు. క్యాంపియన్ ముగింపులో ఈనెల 30, 31 తేదీల్లో కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలకు అధిక సంఖ్యలో కార్మిక వర్గం హాజరుకావాలని కోరారు. ఈ శిక్షణా తరగతులకు ఉలవపాడు, గుడ్లూరు, వలేటివారిపాలెం, లింగసముద్రం మండలాలకు ప్రాతినిధ్యం వహిస్తూ సిహెచ్ ఇందిరావతి, ఎస్ గీత, చిలకా శ్రీనువాసులు, పి మస్తాన్ బి, మాదాల మాధవి, జడ రమణమ్మ, పొట్లూరి పోలమ్మ, నేలటూరి తిరుపాలు, బివి రావు, ఎస్‌డి గౌస్ బాషా, ఎం జయలక్ష్మి, సాదు చెన్నకేశవులు, శిరీషా, పివి రామారావు, బి మార్తమ్మ, సులోచన, ఫరీమా, మిట్టనోసల సుభాను, తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా ఎస్ఐ శివబసవరాజును కలిసిన కలుజువ్వలపాడు, బుడ్డపల్లిటిడిపి నాయకులు







(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జులై 5)

మండల ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిహెచ్ శివ బసవరాజును మర్యాదపూర్వకంగా ఆదివారం మండలంలోని కలుజువ్వలపాడు, బుడ్డపల్లి టిడిపి నాయకులు సంయుక్తంగా కలిసి శాలువాలు కప్పి పరిచయం చేసుకున్నారు. ఈ పరిచయ కార్యక్రమంలో కలుజువ్వలపాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు మేకల చిన్నచిరెడ్డి, పోతలపాడు గ్రామ టిడిపి నాయకుడు వెన్నా వెంకటరెడ్డి, బుడ్డపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ బత్తుల చిన్నపిచ్చయ్య కుమారుడు లండన్ శ్రీను ఎన్ఆర్ఐ, జిల్లా వడ్డెర సంఘం ప్రధానకార్యదర్శి బందారు వెంకటేశ్వర్లు, గ్రామ మాజీ కమిటీ అధ్యక్షుడు తమ్మిశెట్టి ఏడుకొండలు, బందారు ఆంజనేయులు, తమ్మిశెట్టి ఆంజనేయులు, బత్తుల వెంకటరత్నం, దేవేండ్ల కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట దేవస్థానంలో

# శ్రీ విఘ్నేశ్వర కూచిపూడి నాట్యాలయం

### చిన్నారుల నాట్య ప్రదర్శన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 5)

యాదగిరిగుట్ట దేవస్థానంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఒంగోలు శ్రీ విఘ్నేశ్వర కూచిపూడి నాట్యం చిన్నారుల నాట్య ప్రదర్శన నిర్వహించారు. నాట్య గురువు కే లక్ష్మీ ఆధ్వర్యంలో చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నాట్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది గరుడ గమన మరియు ఓంకార రూపిని అలాగే పౌర్ణమి అలాగే గురుబ్రహ్మ నృత్యాలను చిన్నారులు కళావేదికపై ప్రదర్శించారు. యక్కల నాగ యామిని, కొంపల్లి బిల్వనాథ్, రామలింగం, తేజస్విరెడ్డి, టి యశస్విని, చిన్నారులు నాట్య ప్రదర్శనలో పాల్గొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులను పొందారు. ఈ సందర్భంగా నాట్య గురువు కే లక్ష్మీ మాట్లాడుతూ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మాకు అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందని ఈ అవకాశాన్ని కల్పించిన దేవాదాయ కార్య నిర్వహణ అధికారికి తాము రుణపడి ఉంటామని అన్నారు. మా చిన్నారులు కూచిపూడి నాట్య ప్రదర్శన చక్కగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని వసతులు దేవాలయ సిబ్బంది మురళి, భాస్కర్ తదితరులు సహకరించాలని వారికి కూడా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని అన్నారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో మా చిన్నారుల ప్రదర్శించిన నాట్య ప్రదర్శన తిలకించిన భక్తులందరూ చిన్నారులను ఆశీర్వదించారని అన్నారు. కూచిపూడి నాట్యం నేర్చుకోవాలి అనుకునే చిన్నారులు 7780698718 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో యాదగిరిగుట్ట దేవస్థానంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మాకు వచ్చిన అవకాశం ఎంతగానో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. స్వామి సన్నిధిలో నాట్యాన్ని ప్రదర్శించే అవకాశం రావడం ఎంతో గొప్ప వరమని ఈ అవకాశం కలిగించిన దేవాలయశాఖ కార్యనిర్వహణ అధికారికి తాము కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని తెలిపారు.







On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com